వివిధ వ్యాసానుబంధం

దేబర్ భాయి-కాంగ్రెస్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభించిన కర్మయోగి

శ్రీ చోల్లా విష్ణు

"భారతదేశ సంక్షేమంకోసం కాంగ్రెస్ నిర్మాణకృషి చెయ్యక తప్పదు. ఇది సరి క్రొత్త విప్లవం. చరిత్రలో దీనికి సాటిలేదు." అని గాంధీజీ ప్రవచించాడు. ఈ ప్రవచనంలోని భావగాంభీర్యం కాంగ్రెస్‌వాదు లెంతవరకు అవగాహనం చేసుకున్నారో తెలియదు. కాని మన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్ పూర్తిగా ఈ వాక్యాలను అర్థం చేసుకొని, వాటి భావాన్ని తనలో జీర్ణింప జేసుకున్నారని చెప్పడాని కెట్టి సందేహంలేదు. చిన్నవాడే కోమల హృదయుడైన శ్రీ దేబర్‌కు 'సేవాతత్పరత' అలవడింది. ఈ విషయంలో ఆయన కొంత తండ్రిదగ్గరనుంచి గ్రహించారు; మరికొంత స్వయంకృషివల్ల గ్రహించారు. 1936 లో తన జీవిత వ్యాసంగం—వకాలత-త్యజించి సార్వజనిక క్షేత్రంలో ప్రవేశించడానికీ, నాటినుంచి నేటివరకు సంతోషపూర్వకంగా తదేకదీక్షలో రచనాత్మక కార్యకలాపాలలో నిమగ్నుడై వుండడానికీ అదే కారణం.

జీవిత లక్ష్యం గానక సతమత మవుతున్న కాలంలో గాంధీజీ తనకు మార్గం చూపాడని, టాల్‌స్టాయి రచనలు తనకు ప్రోత్సాహం కలిగించినవని అనేకసార్లు స్వయంగా చెప్పుకుంటూ వుంటారు శ్రీ దేబర్. కాబట్టి భారతదేశం పురోగతికి కృషిచెయ్య గలుగుతున్నారు.

ఇంత గురుతర కార్యం నిర్వహిస్తున్నప్పటికీ, ఆయన ముఖం ఎల్లప్పుడూ చిరునవ్వుతో కలకలలాడుతూ వుంటుంది. సుమధురమైన ఆయన మితభాషణం, సౌమ్యత, కుదురైన ఆ నైమ్మదితనం అందర్నీ అపేక్షలగా ఆకర్షిస్తాయి.

మొన్న నేను శ్రీ దేబర్‌భాయిని కలుసుకుని గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కాంగ్రెస్ ప్రగతిని గూర్చి ప్రశ్నించగా, చిరునవ్వు నవ్వుతూ ఆనడినుంచి గౌహతివరకు సింహావలోకనం చేశారు. ఈ మూడేండ్లలో కాంగ్రెస్ సంఘటన శక్తి యెంతవరకు వృద్ధి చెందింది? అన్న ప్రశ్న కీ విధంగా జవాబిచ్చారు:—

"అందరం ఒకే ఆదర్శంకోసం పాటుపడుతున్నాము. అయినా మనలో అభిప్రాయ భేదాలు, ఆదర్శ భేదాలు లేకపోలేదు. ఇవెల్లప్పుడూ వుంటూనే వుంటాయి. ప్రజాతంత్ర యుగంలో యిలాటివాటికి భయపడవలసిన పని కూడా లేదు. కాని, వ్యక్తులు మోసగాళ్ళు, కపట హృదయులుగామాత్రం కాకుండా చూడాలి. ఈ గుణాలు గల వ్యక్తులు ఏ పార్టీలో ప్రవేశించినా అది పురోగమించదు సరిగదా పతనమై వూరుకుంటుంది. అందుచేతనే ఎవరైనా ఆత్మవిశ్వాసం, మనఃతత్వం కలిగినవాడే పార్టీలో ప్రవేశించాలంటాను. మొదట్లో మన దృష్టి వీటిమీద లేకపోయింది. అప్పట్లో 'ప్రాప్తి' దృష్టిలో లేదు. కేవలం త్యాగమే మన కాదర్శమయింది. తత్ఫలితంగా మన శక్తినంతా ఆ త్యాగంలో ఖర్చు చేశాము. ఇప్పుడే! 'ప్రాప్తి' ప్రత్యక్షమయింది. కాని వ్యక్తుల నిజ స్వరూపాలు కూడా మనకు కనిపిస్తున్నాయి.

"ఆనడి కాంగ్రెస్ నాటికి కాంగ్రెస్ సంఘటన శక్తి జిల్లాలవరకే వుండేది. ఇప్పుడు మండలాల వరకు వ్యాపించింది. ఈలోపల బౌతిక శక్తి దృఢపడింది. కాని, గుణనికాసాల వృద్ధి కాకపోయింది. కాకపోవడం గుణనికాసుల మీదనే బౌతికశక్తి మనుగడ ఆధారపడి వుంటుంది. కాంగ్రెస్ సంఘటన శక్తి దృఢపడాలంటే కార్యకర్తలు గుణనికాసుల అలవడజేసుకోవడం ఎంతైనా అవసరం. నా అభిప్రాయం ప్రకారం ఈ మూడేండ్లలో సంఘటన వికాసంలో కొంత వేడు, కొంత మంచి కూడా జరిగింది. ఈ సంఘటన కార్యకర్తల గుణనికాసుపీదే ఆధారపడి వుందని మాత్రం నే నెప్పుడూ ప్రయత్నిస్తూ వున్నాను."

"కాంగ్రెస్ వాదులకు, నిర్మాణకృషి వాదులకు మధ్య కొంత అంతరం యేర్పడిన సంగతి తమరు ఒప్పుకుంటారా?

జవాబు:—నేడు మనకు మిగిలిందల్లా ఒకే ఒక ప్రశ్న, ఒకేఒక లక్ష్యం. అదేమంటే భౌతికంగా, ఆధ్యాత్మికంగా దేశ పురోగమనం. నిర్మాణ కృషి వాదులు కోరేది కూడా యిదే. అయితే వారు కేవలం చరిత్ర బలం ద్వారానే కోరుతున్నారు. మనం కోరేది మొదట తిండి ద్వారాను, తరువాత చరిత్ర ద్వారాను. బాపూజీ కూడా అంటుండేవాడు: "మొదట ఆత్మ, తరువాత పరమాత్మ" అని. అందుచేత కాంగ్రెస్ వాదులకు, నిర్మాణాత్మక కృషివాదులకు మధ్య సామరస్యం కుదరడానికి చాలా అవకాశం గలదు. కాబట్టి నేను సదా కోరేది కూడా, యే కార్యం జరిగినా వీరిరువురి సహకార సహయోగాలతో జరగాలనే.

"అప్పులసర్ కాంగ్రెస్‌లో ఈ వుద్దేశ్యంతోనే నిర్మాణాత్మక కార్యకర్తలందరిని ఆహ్వానించాను. కాని, అప్పటి వాస్తవికతను ప్రజల కందుబాటులో వుండేటట్టుగా రూపొందించలేకపోయాం. అందుకే ఎన్ని మార్చి నెలలో మరిన కార్యకర్తల నందరిని పిలవవలసుకున్నాను. కాంగ్రెస్, నిర్మాణ కార్యకర్తల మధ్య గల అంతరాన్ని సమన్వయపరచడానికై ఏర్పడినవాటి సభలో పరస్పరసహకారం పూర్తిగా తేల్చలేకపోయినంత మాత్రాన మేము నిరుత్సాహం చెందడం లేదు. నేటివరకూ ఆ యత్నాలు జరుగుతూనే వున్నాయి. ఈ వుద్దేశ్యంతోనే ఆ సభ్య వినోబాజీతో కూడా కలవడం జరిగింది.

"అటు ఖాదీబోర్డు ద్వారా కూడా గ్రామాల్లో చిన్న చిన్న కుటీర పరిశ్రమలు జరుగుతున్నాయి. ఇంకా అనేకమైన నిర్మాణాత్మక కార్యాలు జరుగుతున్నాయి. వీటికి ప్రభుత్వం తోడ్పాటు లభిస్తున్నందు కెంతయు ముదావహం."

శ్రీ దేబర్‌భాయి ఆపధి కాంగ్రెస్ అధ్యక్షస్థానం స్వీకరించినప్పటినుంచి నేటి వరకు కాంగ్రెస్ వాదులను, నిర్మాణాత్మక వాదులను ఒకదారికి తెచ్చి, వారి సమైక్య కృషి ద్వారా దేశాన్ని పురోగమింపజేయాలని నిర్ధారించాం కృషి సాలుతున్నారు. కాంగ్రెస్‌లో ఆయావాదితనం ప్రవేశించిన కుళ్ళు, కల్మషం ఏవిధంగా తొలగించడమా? అనే ప్రశ్న ప్రజలను వేధిస్తూండేది. అట్టి తరుణంలోనే శ్రీ దేబర్‌భాయి తన కుశాగ్ర బుద్ధితో కాంగ్రెస్‌లోగల మాలిన్యం కడిగివేసి, దాని కొక నూతన మార్గం కూడా చూపించాడు. అదేమంటే యిలాంతరకు బౌతికవాదాన్నే ఎత్తి సమస్తూ వస్తుండే కాంగ్రెస్‌ను గుణ నికాసుల వైపుకు మరల్చాడు. ఆయన నిత్యమూ కోరేది కూడా కార్యకర్తలలో ఆత్మ విశ్వాసము, చిత్తశుద్ధే. ఈ అభిప్రాయంతోనే అనేకసార్లు జిల్లాల నుంచి, మండలాలనుంచి ప్రధాన కార్యకర్తలను పిలవడం, వారికి ఆత్మబలం, గుణ వికాసాలను గురించి బోధించడం జరిగాయి. ఇదే శ్రీ దేబర్‌లగల విశిష్టత.

"1947 కి పూర్వం, ఆ తరువాత జరిగిన కాంగ్రెస్ సంఘటనలో భేద మేర్పడిందనే విషయమై తమ అభిప్రాయ మేమిటి?" అనే ప్రశ్నకు ఆయన ఈ విధంగా చెప్పారు:—

"నిజమే. భేదం వున్నది. దీనికి కారణం లేకపోలేదు. శరీరమనేది వుంటేనేగదా దానిలో ఆత్మ నివసించేది. 'ప్రాప్తి' లభించడంతోనే శరీరం నిర్వీర్యమైపోయింది. ఇక ఆత్మ నివసించాలి. ఆలోపలే 'ప్రాప్తి' ప్రధాన మనుకున్న వారందరూ పదవులకు కొరబడ్డారు. సహజంగా వ్యక్తికి కావలసింది కీర్తి. అందుచేత ప్రముఖ వ్యక్తులందరు అట్టి వెళ్లిపోయారు. 'ఆత్మ' ప్రధానమనుకున్నవారు కూడా వున్నారు. కాని వీరి సంఖ్య అత్యంత అల్పం. అప్పట్లో కాంగ్రెస్ బలహీనం చెందడాని కదే కారణం. 'ఆత్మ, శరీరం రెంటినీ ప్రధానమని తలచేవాణ్ణి నేను.

"గత ఎన్నికల్లో బలాబలాలు చూచుకోడాని కవకాశం చిక్కింది మరోసారి. దానిలో కాంగ్రెస్ శక్తి క్షీణించలేదని తేలిపోయింది. అయినా ప్రజాశక్తిని ఇంకా ఇంకా వృద్ధిపరచాలనే యిత్తున్నాము. కాని, జనసామాన్యం పరస్పర జగడాలలో చిక్కుకుపోయింది. ఇది దేశం వ్యక్తుకు తప్పకండా దెబ్బే. అందుకే ఆ సంకుచిత సీమల నుంచి బైటకు రమ్మని, నిన్ను నీవు గుర్తించుకోమని, దేశాన్ని గుర్తించమని ప్రతి దేశీయుణీ కోరుతున్నాను. ఆతడు తన సంకుచిత స్వార్థం వీడి బైటకు రావాలి, విశాలమైన దేశాన్ని చూడాలి. అలా కాకుండా కీర్తినీ, పదవులనూ ఆశిస్తూ కూర్చుంటే అది తనకూ దెబ్బే, దేశానికీ దెబ్బే."

"గత ఎన్నికలు జాతిభేదాల్ని పురిగొల్పాయన్న సంగతి తమరెంతవరకు వప్పుకుంటారు?"

"జాతిభేదాలు పెంగలేదు గాని వాటిని ఉపయోగించుకునే పద్ధతులు మాత్రం పెరిగాయి. 40, 50 ఏండ్లు దాటినవారి సంగతి నేను చెప్పలేను. కాని యిప్పటితరంలో తప్పనిసరిగా జాతిభేదాలు రూపుమాసిపోతాయి. ఆటుచూడు (బైట అపర్ణ సపర్ణుల బిడ్డలు కలసి ఆడుకుంటున్నారు.) ఆ బిడ్డ లెట్లా ఆడుకుంటున్నారోను? వాళ్ల మనసులో ఇలాటి భావాలు లేవిలెవుగదా? అదేవిధంగా నెమ్మది నెమ్మదిగా నశించిపోతాయి. గత ఎన్నికలలో ఈ జాతి భేదాలను సాధనాలుగా వాడుకున్న మాట నిజమే. అంటే ప్రజలింకా మేల్కొలేదన్న. పజలు మేల్కొన్న రోజున యీ భేదాలన్నీ మాయమైపోతాయి. తప్పదు. ఈ భేదాలేకాదు, ఈ భేదాలమీద ఆధారపడిన రాజకీయ నాయకత్వం కూడా నశించిపోతుంది. కాంగ్రెసులో యిలాటి వ్యక్తులకూ, ప్రవృత్తులకూ చోటులేదు. అయినప్పటికీ ఈ ఆధారంమీదే అల్ప సంఖ్యాకులుగల చోట్ల కొందరిని నిలబెట్టాం. వారందరూ నెగ్గారు. దీనిబట్టి ప్రజలు నెమ్మది, నెమ్మదిగా మేల్కొంటున్నారని తెలుస్తున్నది. ఇదేవిధంగా పోధ్యమైనంత తొందరగా యీ జాతిభేదాలు నశించిపోవాలనే మేం ఏదా కోరుకునేది కూడాను."

శ్రీ దేబర్‌భాయి ఆదర్శాలలోను, సిద్ధాంతాలలోను పూర్తిగా గాంధి వాదినుకోడాని కెట్టి సందేహము లేదు. ఇందుచేతనే అటు ప్రభుత్వానికీ, యిటు కాంగ్రెస్‌కీ మధ్య లింకుగా వుంటూ, వారిద్దరిని రచనాత్మక మార్గంలో నడపడానికి రేయింబవళ్లు కృషిచేస్తున్నాడు. ఈ 'ప్రాప్తి' యుగంలో కూడా ఆయన కత్యంతా దక్కములైనవి త్యాగము, వైరాగ్యములే.

సామాన్య క్లర్కునుంచి కాంగ్రెస్ అధ్యక్షుని వరకు రావడానికి కారణాలైన ఆయన కార్యనిర్వహణతో, సేవాభావమే గిరిజనుల కష్టసుఖాల భార మెంకటి తెచ్చిపెట్టాయి శ్రీ దేబర్ నెత్తిమీద. అఖిల భారత ఆదిమజాతి సేవక సంఘానికి ఉపాధ్యక్షుడుగా ఓ సంవత్సరం పూర్వమే యెన్నుకోబడ్డారు. అప్పటినుంచీ అఖిల భారత సమస్యలతోపాటు, భారతీయ గిరిజనులపట్ల సూర్తి కూడా చింతనుంచేస్తూ వుంటారు శ్రీ దేబర్‌భాయి. స్వయంగా వారి స్థితిగతుల పర్యటనకై దేబర్‌భాయి అస్సాం, ఒరిస్సా, ఆంధ్ర ఏజన్సీ, హిమాచల ప్రదేశాలు తిరిగి వచ్చారీ మధ్య. ఈ విషయంలో ఏమీ తరచై యేండ్ల కాంగ్రెస్ చరిత్రలో ఒక నూతనాధ్యాయం ఆరంభించిన మొదటి ప్రథమ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేబర్‌భాయి అని చెప్పడానికి సందేహము లేదు.

"గిరిజనుల ప్రదేశాల కరిగి వారి కష్టసుఖాలు కండ్లార చూచివచ్చిన ప్రథమ నాయకులు తమరే గనక, ఒరిస్సా, ఆంధ్ర, హిమాచల ప్రదేశాల గిరిజనుల సమస్యలకు, వాటి నివారణోపాయాలకు యేమేనా సామ్యముస్నదా?" అని అడిగితే ఓ చిన్న నిట్టూర్పు విడుస్తూ యిల్లా అన్నారు:

"భిన్న భిన్న ప్రాంతాలలో భిన్న భిన్న సమస్యలున్నాయి. వాటి ననుసరించే వాటి నివారణోపాయా లుంటాయి. విద్యాప్రచారం అన్నిచోట్లా సంతుమించగ సమానంగానే జరుగుతున్నది గాని ఆర్థిక, సామాజిక విషయాల్లో ఒరిస్సా, ఆంధ్రప్రదేశాలు ఎంతో వెనకబడి వున్నాయి. అయినా యీ ప్రాంతాలలో అభివృద్ధి పొందడానికవకాశాలు కూడా అధికంగానే వున్నాయి. ఇందుకు దీక్షగా, పట్టుదలతో పనిచేసే కార్యకర్తలవసరం. అలాటివారు లేనిదే యిలాంటి కార్యాలు నెరవేరజాలవు."

ఉపధ్యక్ష మాడుగుల ఏజెన్సీ ప్రాంతం నుంచి వచ్చిన యిద్దరు కార్యకర్తలు శ్రీ కంతా మత్సాలు, శ్రీ సత్యానందింగాళ్లు శ్రీ దేబర్‌ను కలుసుకుని మేం పలాబిపోయినుంచి వచ్చామనడంతోనే వెంటనే "ఓహో మీరా? మరవలేదులే మిమ్మల్ని, మీ కిచ్చిన వాగ్దానాలు తప్పక నెరవేరుస్తాం" అంటూ వారి నీవులు తట్టిన దృశ్యంచూస్తే అర్థమవుతుంది గిరిజనుల పట్ల శ్రీ దేబర్‌కుగల అనురాగం, వారి సమస్యల పట్ల ఉయుక్తగల హృదయవేదన.

ఈవిధంగా సుమారుగా ఆరగంటసేపు జరిగిన మా సంభాషణలో అంత నుఖిశ పర్యంతమూ రాజనీతిలో మునిగివున్న శ్రీ దేబర్‌భాయిలో రాజనీతి వాసనా లేశమేనా చూడలేకపోయానంటే ఆయన తపోమయ జీవితానికీ, ఆంకుశిత దీక్షకు, ఆదర్శ నాయకత్వానికీ యింతకంటే వేరే నిదర్శనం కావలెనా?

తన ప్రధాన లక్ష్యమైన సమాజవాద సమాజ నిర్మాణం కోసం నూతన పరివర్తనలు జరిగి తీరాయే నేటి గౌహతి కాంగ్రెసుకి అధ్యక్షుడుగా ఈ కొత్త పోకడలకు కారణభూతుడైన శ్రీ దేబర్‌వే, ఆదర్శయోగివే నిన్నటోపడంలో విశిష్టత లేకపోలేదు.

అటు నెహ్రూ ప్రముత్వాన్నీ, తన సంయమన, సాధనాల ద్వారా నిర్మాణాత్మక జీవితంవేపు మరలించే శ్రేయం, ఇటు శారీరకంగా దుర్బలుడైనా, మనోధైర్యంతో, ఆత్మబలం ద్వారా కాంగ్రెస్ నావను తన ఆదర్శమైన సమసమాజవాద సమాజం వైపు నడిపే శ్రేయస్సు శ్రీ దేబర్‌భాయిదే అవడానికెట్టి సందేహము లేదు.



అమెరికన్ సైనిక యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టెయ్‌లర్ బుధవారంనాడు రాష్ట్రపతి భవనంలో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకున్నప్పటి ఫొటో. ప్రెసిడెంట్‌కు ఎడమ పైపున వున్నవారు జనరల్ తిమ్మయ్య

చిన్నారి కోడలు ★

చిన్నకథ

శ్రీ ఇస్తా వసంతకుమార్

మా అమ్మ అంటూండేది చాలా కాలంనుండి మా వాడు పెద్దవాడైతే నాకు కూతురులేని లోటు తీరిపోతుంది. నాకు నచ్చిన చిన్నారి కోడల్ని తెచ్చుకుంటాను. నాకు అన్నివిధాల సహాయం చేస్తుంది. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకు నాకు తోడు నీడగావుంటుంది, అని. కూతుళ్లు లేకపోతే చాలా కష్టమట. కోడలు తల్లికి సహాయపడలేరట. కూతురయితే సంటి అదీ చేస్తుంది. ఇల్లు ఊడవటం అదితర చిన్న పనులు చేస్తుందట. కొడుకయితే ఉదయం కాఫీ త్రాగిపోతే మధ్యాహ్నం భోజనానికి రావడం మళ్లా భోంచేసినట్టే ఏ రాత్రి తొమ్మిది గంటలకో యింటికి వస్తారు. అందువలన కుమార్తె కోసం తహతహ ఎక్కువగావుండేది మా అమ్మకు. కుమార్తె లేకపోయినందువల్ల కోడలిమీదకు పోయింది ఆ ఆతృత. నేను ఒక్కడినే అయినందువల్ల యింకా అవస్థ అయింది. నేను హైస్కూల్లో చదివే రోజులనుండి చిన్నారి కోడలు కొరకు కలలు కనేది. కుమార్తె లున్నవాళ్లు కట్నాలివ్వలేక వెయ్య అవస్థలు పడుతుంటే, మా అమ్మకు మాత్రం కుమార్తె లేకపోవడం ఒక విధాలకరమైన విషయంగా కనిపిస్తుంది. నేను స్కూల్సుపైనల్ ప్యాసై కాలేజీలో అడుగుపెట్టాక తేదే మొదలు పెట్టింది పెళ్లిగోడవ. నాతోటివన్నారు, పిల్లన్నారు, అంటూను. మిత్రమేమ్యనాను పిల్లనిస్తామంటున్నారురా. ఎగ్జిక్యూటివ్ పిల్లకు ఫస్టుఫారం చదివింది. బొద్దుగావుంటుంది. ఏనో పాటా జాగా చేస్తుంది అని అంది. నేను జనాభివ్యక్తపోవటం చూచి కోపిస్తుంది. నాకు మాత్రం నేను కాలేజీ చదువులు పూర్తి చెయ్యాలని వుంది. కాని అమ్మ తొందర మాత్రం ఎక్కువయింది. కొన్ని యితరత్రా సంబంధాలు కూడా వచ్చాయి. రెండువేలిస్తాం, మూడు వేలిస్తాం, అవిస్తాం, యివి యిస్తాం అంటాళ్లు. అమ్మ మాత్రం పోరుపెట్టసాగింది. కాని నేను మాత్రం ఒప్పుకోలేదు. నాకు కాలేజీ చదువు పూర్తి కావాలని అభిలాష. నాన్నగారు కూడా నా పట్టుదలకు చాలా సంతోషించారు.

చెప్పనే లి. ఏ. పరీక్షకు వెళ్లాను. ఇక చూసుకోండి. అమ్మపోరు ఎక్కువయింది. నాయిష్టప్రకారం లి. ఏ. అయింది కాబట్టి పెండ్లి చేసికోమంటుంది, యింతవరకు ఆమె ఓపికపట్టినట్టు, ప్రతి సంవత్సరం పోరు పెడూనేఉంది. నాన్న మాత్రం వాడి కిష్టం వచ్చినప్పుడు చేసికుంటాడులే అంటే నాన్నగారివాదకు విరుచుకునిపడేది. ఆయన పొద్దుగు కాబట్టి, అయినా నాకెందుకులే నీ కొడుకును నీవే పోయాయి మా అమ్మ దృష్టిలో. ఇదీ బెంగుకు మేలే. పరకట్టు నిషేధచట్టం రూపొందించుచున్న యీ రోజుల్లో వరుడి తల్లి అంతమాత్రం సర్దుకొని త్వరగా తెమలుచుకోవడం మంచిదేకదా. యింకా యీ శాసనం రాకముందే వదువు కుంటుంబాన్ని అన్యాయం చేయకుండా మా అమ్మ పట్టింపులు పెట్టకపోవడం పిల్ల తల్లి దండ్రులకు ఆశ్చర్యమేసినా, సంతోషించారు. పాపం ఏ యిబ్బందులులేకుండా పెండ్లి జరిగిపోయినందుకు. నాకు మా నాన్నకు కూడా కట్నాలకులలో అంత పట్టింపులేదు. అయినా మా అమ్మ పట్టించుకుంటుందేమోనని భయపడ్డాం. అటువంటిదేమీ జరుగక పోవడంతో సంతోషించాం.

ఇక సరోజ ఒక శుభదినాన గృహప్రవేశం చేసింది. ఆమె అడుగుపెట్టిన వేళా విశేషమేమో నా కిచ్చి పెళ్లి చేశారు. అంతకంటే ముడిపేసారేమో బాగుండుండేదేమో. సరోజ కొంచెంసిల్లగా వున్నా అందంగానే వుంటుంది. అసలు అమ్మాయికి చామనఛాయయే అందం అంటుంది మా అమ్మ.

సరే పెండ్లి అయింది కదా యింతటితో పూరుకుండా అంతే ఆపో! ఎందుకూరుకుంటుంది. ఆమెకు కావలసింది పెండ్లి కాదు. కోడలు ఆన యింటికి వచ్చి తనకు పనులు చేసిపెట్టడం. అదువలన యింకొక నెలపోతే నేను చదువు కోడాని కివెళ్లాలంటే వేవానని, పట్టుదలగా ఒక శుభ ముహూర్తం చూచి ఆ కార్యం కూడా జరిపించమంది. సరే మాకు మంచిదే కదా అని అత్తమామలు ఆ పనికూడా చేసి చేతులు దులుపుకున్నారు. కట్నాలు, కానుకలు వ్యవహారాలలో ఏవో కొద్ది లోపాలున్నా అని అన్ని సర్దుకొని పోయాయి మా అమ్మ దృష్టిలో. ఇదీ బెంగుకు మేలే. వరకట్టు నిషేధచట్టం రూపొందించుచున్న యీ రోజుల్లో వరుడి తల్లి అంతమాత్రం సర్దుకొని త్వరగా తెమలుచుకోవడం మంచిదేకదా. యింకా యీ శాసనం రాకముందే వదువు కుంటుంబాన్ని అన్యాయం చేయకుండా మా అమ్మ పట్టింపులు పెట్టకపోవడం పిల్ల తల్లి దండ్రులకు ఆశ్చర్యమేసినా, సంతోషించారు. పాపం ఏ యిబ్బందులులేకుండా పెండ్లి జరిగిపోయినందుకు. నాకు మా నాన్నకు కూడా కట్నాలకులలో అంత పట్టింపులేదు. అయినా మా అమ్మ పట్టించుకుంటుందేమోనని భయపడ్డాం. అటువంటిదేమీ జరుగక పోవడంతో సంతోషించాం.

ఇక సరోజ ఒక శుభదినాన గృహప్రవేశం చేసింది. ఆమె అడుగుపెట్టిన వేళా విశేషమేమో పోతే ఏం జరోగతి పాలయేదో ఆ తల్లో ఆ కుటుంబమూను. కుటుంబ గౌరవాన్ని నేల తెల్పాడని చెప్పవలసి వస్తుంది. అంతట్లోతో కథ కంచికి మన ఇంటికి అప్పట్లు కిటికీలోంచి చూస్తే మా వూరి స్టేషన్ దాపేవచ్చింది.

ప్రప్రథమంగా సొంత వూరి నాలి కీర్తి ఒక రిక్షాలో పెట్టి, బెడ్డింగ్ వేసి బయలుదేరాను. స్టేషన్ దగ్గరే తారుపడ్డాడు వెర్రి మొగుడు వెంకట్రి రంగారావు, "ఏం తోయ్! ఇదేనా రావడం" అంటూ.

"ఆ! ఇప్పుడేలే," అంటూ నిలవకుండా పరుగెత్తించాను రిక్షావాణ్ణి తొందరపోయి ఇంటికెళ్లాలని అమ్మా నాన్న ఎలా వున్నారో. భార్యనుంచి ఎలా వుందో? నన్ను చూడగానే సంతోషంతో సరోజ మూర్ఛపోతుంది. అమ్మ నిలువలేదు. సరే నాన్న గంభీరపు మనిషి. ఆయనకు మనస్సును కనిపెట్టడం బలే కష్టం. బయటకు పొక్కడు.

ఏనా యింటముం దాగింది రిక్షా. రిక్షావాడికి డబ్బులిచ్చి వెనక్కు తిరిగానో లేదో ఏదో గొడవ వినవస్తూంది ఇంట్లో నుంచి. నాకేమీ అర్థం కాలేదు. ఏదైనా అప్పుల గొడవేమో అనుకోడానికి నాన్నగారు అలువంటి పనులెప్పుడూ చేయరు. అందుకు అవసరమేముంది నాకు. ఇల్లు సొంత మాయె. ఇక నాకా దేవీగారి కిట్టువు సొమ్ము వుండనేవుంది. అటువంటప్పుడు అప్పు గొడ్డుమీదు వుంటుంది. అయినా అదినాన్నగారిగొంతుగా లేదు. అసలు మనుగాడే గొంతే కాదు. ఓహో! యిప్పుడు తెలిసివచ్చింది. అది మా శ్రీమతిగారి కోపిష్టవరం. ఇంటి పేరుకు అదరిపోతున్నాయి. ఆ గొంతుతో. ఎవరిమీదో ఆ అరుపులు. ఏ పాకలివాడో, పేలవాడో పాపం ప్రాద్దునే ఎవరివేపుఖం చూశాళ్లో మా శ్రీమతి చేత తిట్లు తినడానికి అనుకున్నాను. ఇంతలో రిక్షావాడు పిలిచేంతవరకు నేను లోకంలోనే లేను." "ఇంకో ఆటా రుమ్పిస్తుండండి బాబూ!" అంటున్నాడు. సరే పీటిదొక పేదరం మధ్య అనుకొని లాగా యిచ్చి వాణ్ణి సరిలుకొని ఇంట్లోకి ప్రవేశించాను. అదే! అదేమిటో. ఎవర్నో అర్చేస్తు. నాకు అల తిరిగేంత ఎనయింది. మా అమ్మగారు తిట్టడానికి పిల్లి గుండెలువాణాయి దానికి. నాకు కోపం పట్టలేనంత వచ్చింది. కళ్లారు లాగాను యిది కాదు పద్ధతి అనుకుంటూ. రాత్రి చదివిన 'ఆంధ్రప్రభ'లో కథానిక జ్ఞాపకం వచ్చింది. కథా నాయకుడు కథాంతంలో చూసిన దేవతశక్తి గుర్తుకొచ్చింది. మళ్లా వెనక్కువచ్చి నాకిట్లాకి "అమ్మా, అమ్మా!" అని పిలిచాను. ఇవ్వాని పించినట్టులేదు. ఊరూరు "సరోజా, సరోజా!" అని గిట్టిగా పిల్చాను. పిల్చితి కాబోలు సరోజ పయ్యారమంతా వొలకబోసూ వచ్చింది. నా వెదురుటికి. నా కోపం లోపలనే ఆణగద్రొక్కుకొని, "ఏం సరోజా! అంతా బాగున్నారు కదా! ఏం అలా చిక్కిపోయావు!" అన్నాను దయు పుట్టేటట్టు. ఇంతలో అమ్మ మా సంభాషణ విని కాబోలు పరుగెత్తుకుంటూ వచ్చింది. నన్ను చూడడానికి. చేసిద్దరం పురోగిసందువల్ల కొంచెం దూరంగా నిల్చుంది. అమ్మను చూచాను. లోతుకుపోయిన కళ్లు, మనిషి చిక్కిపోయివుంది. ఎంతలో ఎంత మార్పు. నేను తిరుపతికి పోయిటప్పుడు వున్న మనిషి స్వరూపానికి, నే డున్న స్వరూపానికి ఎంతతేడా! కాని మనిషి బలంలేనివున్నా ఆ కండ్లు నా రాక కొరకు ఎంతో వేచివున్నట్టు, నా రాకతో ఆనందంతో పరవశమైనట్టు అనిపిస్తున్నాయి. అమ్మకు నమస్కరించాను.

(మిగతా 6 వ పేజీలో)

రాజా (REGD) ఫ్లవర్ బొకే

నవకోమల పరిమళం మిమ్మల్ని ఆందోళనలో వట్టుంచును.

రాజా (REGD) టాల్కం పౌడర్

మీ ముఖసౌందర్యం మాయనీక, మిమ్మల్ని ఆకర్షవంతంగా వుంచును.

Use RAJA KASTURI SOAP for luxury Bath, RAJA BAR SOAP for easy washing.

MANYAM & CO., Raja Show Buildings, Bangalore-3. Branches: Bombay, Madras, Madurai.



RECORD Neolite

రికార్డు నియోలైట్

రికార్డు నియోలైట్, అదే సైజు 17 జాయల్స్, స్టీల్ సెకండ్, షాక్ ప్రూఫ్, 29 ఎం ఎం వాచ్ ప్రూఫ్, ఆంటిమాగ్నెటిక్, కార్బన్ పాయింట్స్ మూవ్‌మెంట్స్, మెటల్ రోడియం కేసులు, స్టీల్ బ్యాక్ కౌండ్ షేప్, వివిధ రకాల డయల్స్, ఉచ్చిన అంకెలు, లూమినస్ డాట్స్, స్ట్రాప్స్‌తో రు. 170/—.

అదే వాచి, రోల్డ్‌గోల్డ్ 20 మైక్రాన్స్ కేసులు, స్టీల్ బ్యాక్ వాల్టర్ ప్రూఫ్ రు. 178·75.

కారట్ వాచ్ కంపెనీ 186, మౌంట్‌రోడ్డు, మద్రాస్-2.

RECORD GENEVE



పల్లకీలోను, గుర్రంమీదను, ఒంటెమీదను, ఏనుగుమీదను ఎక్కి ప్రయాణాలు చేసే రోజులు అంతరించినవి. ఈనాడు వేగంగాను, హాయిగాను ప్రయాణం చేయడానికి ఉత్తమ సాధనం విమానం—సాధ్యమైతే వైకౌంట్‌లో.

విమాన ప్రయాణాలకు వైకౌంట్‌లో అనేక అభివృద్ధులు ప్రవేశపెట్టబడినవి.—ఇది ఇండియాకు జెట్ యుగం. అవి నాలికి పైన—కుదుపులుగానీ, శబ్దంగాని లేకుండా ప్రయాణం చేయమాత్రం కలగనీయకుండా చాలా ఎత్తున ప్రయాణం చేస్తుంది. దానికి కారణం మహా శక్తిమంతమైన నాలుగు 'టర్బో-ప్రాప్' ఇంజన్లు అమర్చడమే. జెట్లకు ఏలాటి గాస్ టర్బైన్ సిద్ధాంతం దీనికికూడా వర్తిస్తుంది.

వైకౌంట్ పద్ధతిన

ఇంకను ప్రయాణీకుల సౌకర్యార్థం వైకౌంట్ కాబిన్‌లో పూర్తిగా ప్రజరైజ్ చేయబడింది. ఇంకను ఎయిర్‌కండిషనింగ్—సౌండ్ ప్రూఫ్ మొదలైన సౌకర్యాలుకూడా కల్పించబడ్డవి. దానికి అమర్చిన పెద్ద కిటికీలగుండా క్రింది దృశ్యములు చూస్తుండవచ్చును.

వైకౌంట్‌లో ప్రయాణమంటే త్వరితకాలములో ఒక చోట నుంచి ఇంకొక చోటికి చేరుకొనడమేకాదు. ఎంతో పుల్లనవకరమైన విషయంకూడ.

ఢిల్లీ-కలకత్తా, కలకత్తా-రంగూన్, ఢిల్లీ-బొంబాయి, బొంబాయి - కరాచీ, బొంబాయి - ముద్రాసు - కొలంబో ప్రయాణాలలో ఇప్పుడు కొత్త విమానాల అనుభవం కూడా పొందవచ్చును.

కొత్త రోజులలో ఇతర ఇ. ఏ. సి. (లండను మార్గాలపైనుంచి) కాంటి సర్వీసులు ప్రారంభింపబడగలవు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్.

శ్రీ కృష్ణశాస్త్రి

అరవై యేళ్ళు నిండిన తరుణ భావుకుడు

అనుకరణం ఆంధ్రసారస్వత రంగాన్నే అలుముటపడజేసి ఆపురుషునిపింపగ బీటలు వారిన నేలపై ఎండి మ్రోడైన ఎలమావి మోకాపై చిన్ని కోయిల కుహూరావం మూగ బోగా గురజాడ మబ్బు తొలకరించినది.

తిరిగి తెనుగు గొంతు కొత్త వలపులను చిందుతూ సరికొత్త రాగాలను ఆలపించసాగినది.

అప్పుడప్పుడే పొడసూపిన పాశ్చాత్య కవితా ప్రభావ పుంజం తెనుగు గుండెలను జలదరింప జేసినది. వంగ కవుల చెంగావి రంగుల పొంగులు తెనుగు నింగిపై తొంగి చూచినవి.

ఛందోబద్ధమైనదల్లా పద్యమే కావ్యమే అన్న అసోపా కొంత సడలినది. కల్యాణాలూ, విలాసాలూ మాత్రమే ప్రబంధరూపం ధరించగలవన్నమాట బీటువోయినది.

ఆకర్ణాంత విశాలనేత్రాలూ, ఆజానులంబి దీర్ఘబాహులూ, వారిరువురిమోహాలు, విరహాలు మటుకేకాక ఆ పరిధి కావలివారి తలపులూ వలపులూ కావ్యాంగణంలో నర్తింపచేసినవి.

అప్పుడే బ్రాహ్మ మత ప్రభావం ఏకేశ్వర వాదంతోపాటు ఏదేనొక అనిర్వచనీయ మహోదాత్త మానవతా ప్రేరకమైన ఒక ఉత్తమ ప్రేమనూ, కరుణనూ గొప్పచేసినది. స్త్రీ మూర్తి కొక ఉన్నతస్థానాన్ని చేకూర్చినది.

విడిపో విడవని ప్రబంధచ్ఛాయలూ, విచ్చీ విచ్చని నవ్య కవిత్వ జ్యోత్స్నలూ—ఆ నాటి కవిత్వంలో బల్లుమని తెల్లవారనట్లే నింగి నీలి వందిత్వపై కొల్లలు కొల్లలు మల్లెల పందిరిగ కృష్ణశాస్త్రి గొంతు ఆ తరుణంలో తరుణారుణ భావుకతతో శ్రుతి కలిపి జిమ్మని తెనుగు గుండెలో కమ్మగా మ్రోగినది.

అఖండమైన భావోద్వేగమూ అనంతమైన పదబంధ చాతుర్యమూ ఆయన సొమ్ము లనిపించుకున్నాడు.

కొమ్ములు తిరిగిన పండితులూ, రొమ్ములు విరుచుకునే కవులూ క్రుమ్ముమాటలతో దిమ్మ పట్టింపగా, ఆంధ్రకవిత ఈ నునులేత తలిరాకు పాత్రత్వపై నుండి సరతెంచే తరుణసమీరబాలుని లాలనకు మైమరచినది.

కొత్త తీరున, కొత్త గొంతుకతో, కొత్త పాటలు పాడుకొన్న కృష్ణశాస్త్రి ఆ నాటి తరుణ కవులకు, తరుణ హృదయులకూ సరమాదర పాత్రుడయినాడు.

ఏదో అందంకోసం, ఏదో ఆనందంకోసం ఆవేదన చెంది చెందీ అస్పురుస్పురుమనే ఆయన గుండె టకటకల కొక నూత్న జవసత్వాలు చేకూరినవి.

''ఎవరోపోలా ఈ నిశిది
వెగటు నీడవోలె నిలిచి
పిలుతురెవరు మూగకనులు
మోయలేని చూపులతో''

అనుకొని ఆవురుమన్నాడు.

''ఒకవెరి తీయనౌ బరువు
లొత్తగ జీవితమంత క్రుంగి పో
రొకవరి జేరి, యేలో యొట
కో యెటకో జలదాలి దాటి
తారకల విలాస నీల పథ
రాజులవెల్ల నతిక్రమించి
పోయి కలియు సోలిసోలి చద
లేటి తుషారపు నవ్వన్నరాసులన్.''

అని తన అందాల బాలకు చెప్పుకున్నాడు.

''ఆకన మాలోకనముగ
లోకమెల్ల వీనుగ, కా
లాంతమునకు కాచియుందునా?
ఆసలేని ఆసకు, ప్రా
ణాంతమేని వేచి యుందునా
చివురింపదొ చైత్రశుభో
త్సవ విభాత కల్యాణము
ఈ దరిద్ర హేమంతమున''

అని నిట్టూర్చి నాడు.

ఒకసారిగా పాతగుట్లు త్రెవుకొని కొత్త పరిధులకు విస్తరించే కవితా ప్రవాహ కొంగొత్త పొరులను కూర్చుకొనుటలో ఏదో ఆ నాటి తన తోటివారి మనస్తత్వం కొంత రంగు వేయుట తప్పనివరి కావచ్చును. కావుననే ఆ నాటి కృష్ణశాస్త్రి కవిత హృదయ దళన విరహ గీతులనే వినిపినది.

సర్వథా సర్వదా ఆ రీతి, ఆ గతి, ఆ శ్రుతి మాత్రమే కవితలో మ్రోగి తీరవలెనన్న విధి వాక్య మేమీ లేదు. ఆట్లే ఈ నాటి వేదనలో బాసట కావలసిన పాటగా తప్పా ఆ రీతిలో అలా అది ఆవిష్కృతం కానే కాకూడదన్నదీ విజ్ఞవాక్యం కాదు.

భావనకొక ఆర్ద్రతా, భాషకొక మృదులతా, రీతికొక సరళతా ఒడినించిన కృష్ణశాస్త్రి కొక విశిష్ట స్థానమున్నది. ఆ కవిత మన తెనుగు పలుకుబడుల మలుపుల కొక వెలుగునిచ్చినది. మన తలపులకొక వెలుగునిచ్చినది.

కవిగానే కాక వక్తగా ఆయన గుండెలను జమ్మనిపించగలడు. పాఠకులనేకాక, శ్రోతలనూ ఒక అపూర్వ మధుర సుషమా సుధాగాన మంజు వాటిలోనికి కొనిపోగలడు. కవిగానూ, వక్తగానే కాక, మిత్రుడుగా మనసున నునుమొగ్గలను మొలకలెత్తింపగలడు. ఆయన కవిత్వంలోని మాటలకే కాదు, ఇష్టాగోష్ఠులలోని మాటలకూ రంగూ రుచీ వాసనా ఉన్నవి.

ఆయనదొక విచిత్ర ప్రకృతి; ఆయనదొక విశిష్ట ప్రవృత్తి. గుండె మూగాలోయినని జాలిగా మూలుగుతూనే మన గుండెలను పులకరింపజేయ గలడు.

ఆయనకు ఆరవై యేండ్లు నిండుటేమిటి? తరుణారుణ భావుకుడాయన.

ఆయన చిరకాలం, తరుణభావుకుడుగా అజరామరుడై అందరినీ అలరింపవలెనని నా ఆశ.

—విశ్వం

తెలుగు-హిందీభాషల సాన్నిహిత్య సాధన

ఒంగోలు సభ సూచన

ఒంగోలు, జనవరి 16—ఒంగోలు తాలూకా ఆరవ హిందీ ప్రచారక సమ్మేళనం, శ్రీ బాల శౌరిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ మహేశ్ నారాయణ్ గారు సభను ప్రారంభించారు. వారుతమ ప్రారంభోపన్యాసంలో హిందీ సాహిత్యం లోని వివిధ గతులను గురించి చెప్పారు. అధ్య క్షులు, హిందీ తెలుగు సాహిత్యంలోని ఏక రూపతను గురించి సోదాహరణముగా నుడివారు. హిందీ తెలుగు సాహిత్యాలలో ఆదాన ప్రదానం అవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు. శ్రీ యల్లంరాజు వెంచు. సుబ్బా రావుగారు సభలో క్రింది తీర్మానాలు ప్రతిపాదిం చగా ఆమోదించబడినవి.

హిందీ బోధనకై నిర్ణయింపబడిన 2 పీరియడ్లు 4 కు పెంచవలయునని ప్రభు త్వమును కోరడమైంది.

ప్రతి హైస్కూలునందును ఒక సీనియర్ గ్రేడ్ హిందీ పండితుడు, పీరియడ్స్ సంఖ్య లలో నిమిత్తం లేకుండా నియమించ వలెనని ప్రభుత్వమును కోరడమైంది.

హిందీ తెలుగు సాహిత్యములలో ఆదాన ప్రదానము జరుగుటకు తీవ్ర కృషి జరుప వలయునని పండితులను కోరుతూ తీర్మా నించడమైంది.

సాయంకాలం కుమారి అమృతవల్లి, శ్రీ రెడ్డయ్య గార్ల సుగం సంగీతంతో సభ ప్రారంభించబడింది. పీరాల కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రామారావుగారు సభకు అధ్యక్షత వహించారు.

అధ్యక్షోపన్యాసంలో వారు భాషా సమస్య పడిదుడుకులతో నిర్ణయింప బడగలిగినది గాదని, దీనికి గాను ఉద్రేక రహితమగు దూర దృష్టిన యవసరమని చెప్పారు. ఇంగ్లీషు భాష నుండి మనమెంతో యిదివరకే నేర్చుకొన్నా మని. ఇప్పుడా భాష సమయానుకూల పరిష్కృ తులను బట్టి, తమంతట తానే వైదొలగగల దని, కాని యింకుకై తొందరపాటు తగదని సుడివారు.

శ్రీయుతులు వెన్నెలకంటి సూర్యనారా యణ, వడ్లమూడి గోపాలకృష్ణయ్య, ఉసుహాళ నారాయణ్ భారతీ భక్త బాలశౌరి రెడ్డి, యస్. యస్. శర్మ, ఆర్. యస్. రామచంద్ర రావు, డి. కామేశ్వరరావుగారలు ఉపన్యసించారు. సుంకరి ప్రధాన కార్యదర్శి శ్రీ రావులూరి సుబ్రహ్మణ్య రావుగారు వందన సమర్పణ చేశారు.

మంతెన నాగేశ్వరరావు "మహాత్మా ఈసా" అను హిందీ నాటకమునుండి కొన్ని భాగములను "విలన్ ఆర్ట్ అసోసియేషన్" వారు శ్రీ రంగనని రచితమగు అందురూ అందరే. అను తెనుగు నాటికను ప్రదర్శించారు. రాష్ట్రీయ గీతంతో వార్షిక సభలు ముగిసింది.

* * * *

ఒంగోలు తాలూకా హిందీ ప్రేమీ మండలి ఆంధ్ర సారస్వతోత్సవం శ్రీ శివశంకర స్వామి అధ్యక్షతన కావ్య గోష్ఠితో ప్రారంభ మైంది. వాఙ్మయ మహాధ్యక్ష శ్రీ వడ్ల మూడి గోపాల కృష్ణయ్యగారు, శ్రీ వెన్నెల కంటి సూర్యనారాయణ, శ్రీ నాదిళాల రామ మూర్తి, శ్రీ రామాయణం రంగారావు, శ్రీ రాపాటి లక్ష్మీ నారాయణగారు, శ్రీ ఈమని దయానంద, శ్రీ యస్. వి. యస్. శర్మ, శ్రీ రెడ్డయ్య, శ్రీ పెద్దిబొట్ల రామచంద్ర రావు శ్రీమతి సంధూరి పరస్వతీదేవి మొదలగు సిద్ధు కవులు తమ కావ్యాలను గానం చేశారు.

సాయంకాలం శ్రీ నేలబొట్ల రంగనాథ శర్మగారు గాన కచేరి చేశారు. తదుపరి జరిగిన ముషాయిరాలు, శ్రీ శివశంకర స్వామి అధ్యక్షత వహించారు. శ్రీ పుట్టపర్తి నారాయణా చార్యులుగారు, ఆంధ్ర సారస్వతమునందలి ప్రముఖ ప్రబంధకవుల ప్రతిభా వ్యుత్పత్తులు సుగ్గడించారు. స్వీయ కావ్యమగు "భగీరథ పథము" నుండి, కొన్ని భాగములను పఠించారు. శ్రీ వడ్లమూడి గోపాల కృష్ణయ్యగారు, వ్యావహారిక భాషా నాడలోని ఔచిత్యమును గూర్చి ఉపన్యసించారు.

అనంతరం శ్రీ శంకరనిదయానందగారిచే రచింపబడిన "అమరుని ఘనత విజయము" అను నిద్య నాటిక శ్రీ రెడ్డయ్య గారిచే గానము చేయబడింది.

భారత నౌకాదళపు పతాక నౌకాధికారి రియర్-అడ్మిరల్ ఆర్. డి. కటారీకి, ప్రతాక నౌక "మైసూరు"కు చెందిన ఉద్యోగులకు మద్రాసులో శుక్రవారంనాడు పౌర సన్మానం జరుపబడినప్పటి చిత్రం. ఎడమ వైపునుంచి రెండవవారు అడ్మిరల్ కటారీ. మూడవవారు మద్రాసు మేయరు శ్రీమతి తారా చెరియన్

విస్తృతమైన 'శిఖరాగ్ర' సమావేశం ఏర్పాటు

-యూగోస్లావియా కృషి

బెల్‌గ్రేడ్, జనవరి 17— ప్రాక్పశ్చిమ రాజ్యాల నమా వేశానికి సమ్మతించేటట్టు అగ్రరాజ్యాలపై ఒత్తిడిని తీసుకువచ్చే నిమిత్తం, ప్రత్యర్థి రాజ్యకూటాలకు దూరంగా వుంటున్న దేశాలతో కలిసి రాయబారి కార్యాలయాల ద్వారా సమష్టి కృషిని తీసుకోవడానికి యూగోస్లావియా త్వరలోనే ప్రయత్నించవచ్చునని నేటి రాత్రి ఇచ్చటి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ విషయాన్ని గురించి ప్రెసిడెంట్ టిటో ప్రస్తుతం ఇక్కడకు వచ్చివున్న ఇండోనీసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నోతో చర్చిస్తున్నట్టు ఈ వర్గాల వారు వివరించారు.

ప్రెసిడెంట్ సుకర్నో ఇక్కడ రెండు రోజులు వుంటాడు.

యూగోస్లావియా తలపెట్టిన ఈ ప్రయత్నాన్ని గురించి భారత ప్రధాని పండిట్ నెహ్రూతో ఉత్తర ప్రత్యుత్తరాలను జరపవలసిన అగత్యాన్ని గురించి కూడా మార్షల్ టిటో ఇండోనీసియా ప్రెసిడెంట్‌తో చర్చించినట్టు తెలుస్తున్నది.

ప్రత్యర్థి రాజ్యకూటాలతో సంబంధం లేకుండా తటస్థంగా వుంటున్న చిన్న చిన్న రాజ్యాలు కూడా పాల్గొన గల "శిఖరాగ్ర" సమావేశం జరిపించడానికి తాను ముందుకు వచ్చి తగు సన్నాహాలను ప్రారంభించాలని యూగోస్లావియా ఉవ్విళ్లూరుతున్నదని విశ్వసనీయ వర్గాల వారు విశదం చేస్తున్నారు.

ఇట్టి సమావేశం జరగడం అవసరమని నూతన సంవత్సరానికి ముందురోజున చేసిన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో ప్రెసిడెంట్ టిటో ఉల్లేఖిం మంగా సూచించాడు.

క్రిందటి వారంలో సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ కూడా సరిగా యిట్టి సూచ ననే చేశాడు.

కేవలం అగ్రరాజ్యాలకు మాత్రమే పరిమితం కాకుండా మరికొన్ని దేశాలకు కూడా ప్రాతి ధ్యంతో విస్తృతరూపంలో జరగగల యిట్టి "శిఖరాగ్ర" సమావేశమే—ముఖ్యంగా తాను, బహుశా భారత ప్రధాని నెహ్రూ, ప్రత్యర్థి రాజ్యకూటాలకు చెందని మరికొన్ని ప్రముఖ దేశాల నాయకులు పాల్గొన గల పక్షంలో కొన్ని ప్రపంచ సమస్యల పరిష్కార కృషి ప్రారంభం కావడానికి తోడ్పడగలదని ప్రెసిడెంట్ టిటో విశ్వసిస్తున్నాడని బెల్‌గ్రేడ్ వర్గాలవారు సూచి స్తున్నారు.

మొత్తంమీద యిట్టి అభిప్రాయం ఒకటి వున్నదనీ, ఇది ఎట్టి రూపం ధరిస్తుందో అప్పుడే చెప్పడం కష్టమనీ, ఇందుకు సంబంధించిన స్పష్ట మైన యూగోస్లావ్ ప్రణాళిక వచ్చే కొద్ది రోజులలో ప్రకటించబడగలదనీ వీరు వివరిస్తు న్నారు.

టిటోతో సుకర్నో చర్చలు

ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్నో నేడిక్కడకు రావడంతోనే యూగోస్లావియా ప్రెసిడెంట్ టిటోను కలుసుకుని ఆయనతో సంభాషణలు ప్రారంభించాడు.

పశ్చిమ న్యూగినీ (ఇది ఇప్పటికీ డచ్‌వారి ఆధీనంలో వున్నది) తనకు చెందాలనే ఇండోనీసియా వాదాన్ని యూగోస్లావియా నైతికంగా బలపరచగలదని మార్షల్ టిటో ప్రెసిడెంట్ సుకర్నోకు హామీ యివ్వగలదనీ, ఇండోనీసియాకు పరిమితంగా ఆర్థిక సహాయాన్ని ఆయన వాగ్దానం చేయగలదనీ కూడా ఇచ్చటి అభిజ్ఞ వర్గాల వారు సూచిస్తున్నారు.

చిన్నరకం ఆయుధాలను, మందుగుండును సన్నాయి చేయగలవని యూగోస్లావియా ఇంతకు ముందే ఇండోనీసియాకు వాగ్దానం చేసివున్న సంగతి పాఠకులకు విదితమే.

నేడు బెల్‌గ్రేడ్ సమీపంలోని సైనిక విమానాశ్రయంలో ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్నో విమానం దిగినప్పుడు ప్రెసిడెంట్ టిటో ఆయనకు స్వాగత మిచ్చాడు.

డాక్టర్ సుకర్నో కయిరో నుంచి ఇక్కడకు వచ్చాడు. ఇక్కడ రెండు రోజులు వుండి, ఆదివారంనాడు ఇక్కడనుండి డమాస్కస్‌కు బయలు దేరి వెడతాడు.

'శిఖరాగ్ర' సభకు అమెరికా షరతులు

శ్రీ డల్లెస్ వివరణ

వాషింగ్టన్, జనవరి 16—కొన్ని షరతు లకు లోబడి "శిఖరాగ్ర" సమావేశంలో పాల్గొన డానికి అమెరికా సంసిద్ధంగా వున్నదని విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ నేడిక్కడ పునరు ద్ఘాటించాడు.

అయితే, అట్టి సమావేశం మళ్లీ ప్రచ్ఛన్న యుద్ధ సాధనంగా వినియోగించు కొనబడ రాదని తాను హెచ్చరించ గోరుతున్నానని ఆయన పేర్కొన్నాడు కూడా.

అమెరికా సోవియెట్ పరిపాలకులతో సంప్రతింపులు జరపడానికి యిష్ట పడడం లేదని గాని, సంప్రతింపులు జరపడానికి అది భయపడుతున్నదని గాని ఎవరైనా అను కుంటూ వుంటే, అట్టి అభిప్రాయాలన్నీ క్రిందటి వారం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియెట్ ప్రధానికి వ్రాసిన లేఖను ఒక్క సారి చూస్తే నిర్జీతుకములని నిరూపితం కాగలదని ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ శ్రీ డల్లెస్ స్పష్టం చేశాడు.

నిజానికి తగు పరిస్థితులు ఏర్పడగల పక్షంలో "శిఖరాగ్ర" సమావేశం తప్పక జరగాలనే అమెరికా కోరుతున్నదని ఆయన వక్కాణించాడు.

"శిఖరాగ్ర" సమావేశపు ఎజెండాలో జర్మనీ ఏకీకరణ సమస్య పొందుపరచ బడక పోతే, అట్టి సమావేశంలో అమెరికా పాల్గొన జాలదని ఆయన పునరుద్ఘాటించాడు.

చైనీస్ రిపబ్లిక్ కూడా "శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానించ బడాలనే సూచనను" ఆయన త్రోసి పుచ్చాడు.

(7 వ పేజీ తరువాయి)

తెలుసుకోవడానికి, భారత ప్రజల హృదయా లను అవగతం చేసుకోడానికి మాకు అవకాశం లభించింది.

ఎనలేని స్వాతంత్ర్య పిపాస, శాంతి కాము కత్వం, సౌభ్రాతృభావం ఆసియాలోని మహా త్తర రాజ్యమైన ఇండియా యొక్క సర్వతో ముఖాభివృద్ధి సాధించాలనే కృతనిశ్చయం ఇవి అన్ని ప్రజల హృదయాలలో ద్యోతకమైనవి.

మన ఉభయ దేశాల మధ్య నెలకొన్న స్నేహ సంబంధాలను సహకారాన్ని అభివృద్ధి చేయడానికి మా యీ రాక తోడ్పడ గలదని విశ్వ సిస్తున్నాను.

ప్రపంచ దేశాలు అణుయుద్ధాన్ని నివా రించి శాశ్వత శాంతిని సాధించడానికి కృషి చేస్తున్న తరుణంలో మేము మీ దేశాన్ని సందర్శించడం సంభవించింది. మీ ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూతో మేము జరిపిన చర్చల్లో ప్రాతిపదిక సమస్యలను గురించి మన అభిప్రాయాలు ఒకటేనని తేలి నట్లైనది. లంచర్యాతియ ఉద్రేకాలను తగ్గించి సంయోగాలను ప్రచారం చేయడంలో మన ఉభయ దేశాల అన్యోన్యం మరింతగా సహరించడ ఎలిపి వుంది. ఆ సహకారానికి మా సంయుక్త ప్రకటన ప్రాతిపదికగా కాగలదు.

ఇండియా చెకోస్లావాకియా ప్రజల మధ్య మైత్రి సహకారాలు విరివాలం పర్విల్లాలి. ప్రపంచ మంతటా శాంతి శాశ్వతంగా స్థాపితం కావాలి.

"అణ్వస్త్ర పరీక్షల విరమణ ఆయుధ విసర్జనలో భాగం"

మాక్మిలన్ ఉద్ఘాటన

కొలంబో, జనవరి 16— ఆయుధ విసర్జన సమస్యతో అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ ముడిపెట్టబడివున్నదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ కరాచీ నుంచి విమానంలో యిక్కడకు రాగానే పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నాడు.

అణ్వాయుధ శక్తి పరీక్షలను నిలిపివేయాలని ఆసియా రాజ్యాలు కోరుతూ వుండడం గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ ఈ విషయంలో బ్రిటన్, అమెరికా, కెనడా, ఫ్రాన్సుల వైఖరి ఆయుధ విసర్జన సమస్యపై నిరాయుధ సమితి తీర్మానానికి అను గుణంగా వున్నదనీ, ఈ తీర్మానాన్ని రష్యా, దాని సన్నిహిత ఉపగ్రహ రాజ్యాలు వినా తక్కిన రాజ్యాలన్నీ బలపరచినవని చెప్పాడు.

"పాక్షిక ఆయుధ విసర్జనకు దాదాపు అన్ని ప్రభుత్వాలు సుముఖంగా వున్నవి. అణుశక్తి ద్రవ్యాల ఉత్పత్తిపై కంట్రోలు, అణ్వస్త్రాల నిర్మాణంపై కంట్రోలు సాధారణ ఆయుధాల విసర్జన సమస్యతోపాటు పరిష్కరించ యత్నించా లి. ఇది ఒక్కటే ఆచరణ సాధ్యమైన మార్గం" అని ఆయన అన్నాడు.

బుల్గానిన్‌కు మాక్మిలన్ లేఖ

కొలంబో, జనవరి 17—సోవియెట్ యూనియన్ పై ఏ బ్రిటిష్ ప్రభుత్వమూ, ఎప్పుడూ దురాక్రమణ జరపదని, ఏ దురాక్రమణను సహించదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ స్పష్టపరిచాడు.

డిసెంబర్ 11 వ తేదీన సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ వ్రాసిన లేఖకు బ్రిటిష్ ప్రధాని సమాధానమిస్తూ జనవరి నాల్గవతేదీన రేడియోలో తాను నిర్బంధ్ధ ఒడంబడిక గురించి ప్రస్తావించడంలో ఉద్దేశ్యం ఇదేనని చెప్పాడు.

ఖండాంతరాలకు వెళ్లే రాకెట్‌ల స్థావరాలు

నిర్మాణానికి కడకు అట్లాంటిక్ రాజ్యాలన్నీ సమ్మతించగలవట

కాన్‌స్టాన్సా, జనవరి 16— ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు చెందిన రాజ్యాలన్నీ కూడా ఖండాంతరాలకు వెళ్లే మధ్యరకం రాకెట్‌లను ప్రయోగించడానికితగు స్థావరాలను కడకు నెలకొల్పగలవని ఆ వ్యవస్థ సమష్టి సైన్యం సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ లారిస్ నార్‌స్టాడ్ నేడిక్కడ ప్రకటించాడు.

సభ్యరాజ్యాలన్నీ కూడా ఆ ఆయుధాలను స్వీకరించడానికి సమ్మతించి, అట్లాంటిక్ వ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా అత్యంత సమర్థంగా ప్రయోగించడానికి అనువైన చోట్ల వాటిని నిల్వచేసి వుంచగలవని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ వివరించాడు.

కృత్రిమ ఉపగ్రహాలను రోదసి లోనికి పంపడం ద్వారా రష్యా ఘనవిజయాలను సాధించిన ఫలితంగా విదేశాలలో అమెరికా ప్రతిష్ఠ ఏమీ తరగలేదని జనరల్ నార్‌స్టాడ్ పేర్కొన్నాడు కూడా.

తెలంగాణాలో గ్రామదాన యాత్ర

స్వామి రామానందతీర్థ నాయకత్వాన

హైదరాబాద్, జనవరి 17—భూదాన కార్య కర్తల జట్టు స్వామి రామానంద తీర్థ (ఎం. పి.) నాయకత్వాన బుధవారంనాడు మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలో గ్రామదాన యాత్ర ప్రారంభించింది.

ఈ జట్టులో శ్రీయుతులు ప్రభాకర్‌జీ, సి. హనుమంతరావుగార్లు కూడా కలరు.

ఈ యాత్రకు న్యాయశాఖామంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడుగారు ప్రారంభోత్సవం చేశారు.

ఈ యాత్ర జిల్లా సర్వోదయ సమితి ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడింది. ఈ నెల 21 వ తేదీనాటికి అమరాబాద్‌లో పూర్తి కాగలదు.

ఇంతవరకు ఈ జిల్లాలో 60 వేల ఎకరాల దానం గ్రహించబడింది. ఇందులో 17 వేల ఎకరాల భూమి పంచిపెట్టబడింది.

"అధిక సౌకర్యాలకు పాదుపు ఉద్యమం"

సంజామల సభలో కర్నూలు జిల్లా కలెక్టర్ ప్రభృతుల ప్రచారం సూచన

కోయిలకుంట్ల, జనవరి 16—కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ జి. రామిరెడ్డిగారు పొదుపు ఉద్యమ ప్రచార సందర్భంలో 12 వ తేదీన ఆళ్లగడ్డనుంచి కోయిలకుంట్ల తాలూకా సంజా మల గ్రామం వచ్చారు. ఈయన వెంట జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ జి. నారాయణశెట్టి, సంధ్యాల అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ పి. కె. ధార్, జిల్లా స్మాల్ సేవింగ్స్ ఆర్గనైజర్ శ్రీ బి. హరిహరిరావు, ఆళ్లగడ్డ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ పి. వీరారెడ్డిగారలు కూడా వచ్చారు. వారికి శ్రీ పి. వెంకటసుబ్బయ్య (యం. పి.), శ్రీ వెంకటేశ్వరరావు (సంజామల బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్), శ్రీ జి. రామ కృష్ణయ్య (సాంఘిక సేవా వ్యవహర్త), శ్రీ ఎల్. శంకరరెడ్డి (వ్యవసాయ శాఖాధికారి), శ్రీ నాట్ల సుబ్బారెడ్డి (సంజామల హైస్కూలు హెడ్ మాస్టర్) గారలు, గ్రామ నాయకులు శ్రీ యాగంటి రెడ్డిగారు, తదితరులు స్వాగత మిచ్చి వారిని సభాస్థలికి తీసుకు వచ్చారు.

సభ జాతీయ విస్తరణ కేంద్ర భవనంలో శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య గారు ప్రజలకు కలెక్టర్ శ్రీ జి. రామకృష్ణారెడ్డి గారిని ఎరుకపరచారు. కలెక్టర్ ప్రస్తుత పరి స్థితులను గూర్చి, రెండవ పంచవర్ష ప్రణాళికను గూర్చి, దాని అవశ్యకతను గూర్చి తెలియ జేశారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"రెండవ పంచవర్ష ప్రణాళికను అమలు పరచవలసి వున్నది. దానిని అమలుపరచుటకు డబ్బు కావలసి వున్నది. విదేశాలనుంచి వచ్చే అప్పులు మన అభివృద్ధి ప్రణాళికలకు చాలడం లేదు. ముందు మన దేశంలోని కలవా రందరు ప్రభుత్వానికి పొదుపు ఉద్యమం ద్వారా సహాయ పడితే విదేశీయులు కూడా ప్రజల సహకారం కలదని వారు మనకు తగినంత ఋణ మివ్వగలరు. మనల ముందు స్వయంసహాయం చేసుకోవలసి వున్నది.

"భారీ పరిశ్రమలకు, పెద్ద పెద్ద ప్రాజెక్టు లకు విరివిగా డబ్బు కావలసి వున్నది. వీటిని అమలుపరచి దేశాన్ని సస్యశ్యామలం చేసి, పారి శ్రామికంగా అభివృద్ధి చెయ్యడానికీ, పేద, ధనిక తారతమ్యాన్ని రూపుమాపడానికీ, ప్రజల అభివృద్ధికీ పాటుపడవలసి వున్నది. అందుకుగాను మన జిల్లాకు పొదుపు ఉద్యమం ద్వారా 14 లక్షలు వసూలు కావలసి వున్నది. అందులో కోయిలకుంట్ల తాలూకాకు మూడు లక్షలు పడినది. పొదుపు ఉద్యమానికి రు. 5 — లు మొదలు రు. 25,000/— ల వరకు ఒక వ్యక్తి యివ్వవచ్చు. దీనికి ఆదాయంపన్ను లేదు. ప్రతి వ్యక్తి తన శక్తికి తగినట్లు తీసుకోవచ్చు. మీరు మీ పిల్లల వివాహాలకు దగ్గర డబ్బు లేకున్న ప్పటికి తప్పనిసరి ఎట్లు అప్పుచేసి నెరవేరుస్తా రో అదేవిధంగా అభివృద్ధి ప్రణాళికలకుగాను దేశాభి మానం కలిగి తప్పనిసరిగా విరివిగా పొదుపు ఉద్య మంద్వారా ప్రభుత్వానికి సహాయపడవలసింది."

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (యం. పి.) ప్రజా పాలనలో ప్రజలు ప్రభుత్వం చేసే పనులకు సహాయపడినవాడే దేశం అభివృద్ధి చెందగలదన్నారు. మన గ్రామంలో ప్రభుత్వంద్వారా హైస్కూలు, ఆసుపత్రి, బీద విద్యార్థి హాస్టలు భవనం, గ్రామాభివృద్ధి క్రింద రోడ్లు ఏర్పాటు చేసింది. కాన, తప్పనిసరిగా శక్తికి మించిన సహాయంకూడా ప్రభుత్వానికి చేయవలసి వున్నదని విన్నవించి తప్పనిసరిగా పొదుపు ఉద్యమానికి సహాయం చేయ వాగ్దానం చేశారు. తరవాత నరహరిరావు గారు మాట్లాడారు.

సామూదాయక కేంద్రానికి ప్రారంభోత్సవం

తరువాత శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ జి. రామకృష్ణయ్య (సాంఘిక సేవా వ్యవహర్త) గార్లు ఏర్పాటు చేసిన సామూదాయక కేంద్రానికి కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో 'శాంతినికేతన్' రీడింగ్ రూం, తరవుగ శ్రీ యస్. సుబ్బారెడ్డి (హైస్కూలు హెడ్ మాస్టర్) గారు కలెక్టర్‌కు సన్మాన పత్రం సమర్పించి ఈ సామూదాయక కేంద్రానికి కొంత గ్రాంటు యివ్వవలసిందిగా కోరారు.

జిల్లా కలెక్టర్ యిట్టి సామూదాయక కేంద్రం ద్వారా ప్రజలు జ్ఞానాభివృద్ధి చేసుకోవలసిందిగాను రైతులు నవీన వ్యవసాయ పద్ధతులు నేర్చు కొని అధికాహారోత్పత్తి చేసుకోవలసిందిగా కోరారు.

శ్రీ జి. నారాయణశెట్టి (జిల్లా ప్లానింగ్ ఆఫీసర్) గారు ఈ సామూదాయక కేంద్రమును అభివృద్ధి పరచుకొనడానికిగాను రు. 1,500 యివ్వడానికి వాగ్దానం చేశారు. శ్రీ జి. రామ కృష్ణయ్య (సాంఘిక సేవా వ్యవహర్త) గారు ఈ శాంతినికేతన్ రీడింగ్ రూంకు సహాయం చేసిన శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ మధుసూదనరావు గార్లకు కృతజ్ఞత తెలిపారు. శ్రీ వెంకటసుబ్బయ్యగారు యీ కేంద్రానికి ఒక బీరువా, కొన్ని పుస్తకాలు యిచ్చారు. డాక్టర్ మధుసూదనరావు (క్లబ్ ప్రెసిడెంటు)గారు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వెంకటేశ్వరరావుగారలు కూడా మాట్లాడారు.

డాక్టర్ మధుసూదనరావుగారు కలెక్టర్ ప్రభృతులకు విందు చేశారు.

పొయింత్రంజిల్లా కలెక్టర్ సంజామలబ్లాక్‌కు చెందిన గిద్దలూరు గ్రామం వెళ్లి అక్కడి 'రామకృష్ణ' గ్రంథాలయానికి ప్రారంభోత్సవ చేశారు. ఆ సందర్భంలో జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ జి. నారాయణశెట్టిగారి అధ్యక్షతక్రింద హిరంగసభ జరిగింది. ఆ సభలో జిల్లా కలెక్టర్ జి. రామకృష్ణారెడ్డి, శ్రీ పి. వెంకటసుబ్బయ్య (యం.పి.), శ్రీ జి. రామకృష్ణయ్య (సాంఘిక వ్యవహర్త) గార్లు సంజామల బ్లాకునుగురించి తెలుపుతూ వచ్చిన అవకాశాన్ని జారవిడుచుట పరింపనందులను తిట్టిపోసుగాను ప్రజలందరు తోడ్పడ విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. వి. నాగిరెడ్డి (ఎంచాయితీ బోర్డు అధ్యక్షులు) ఈగ్రామం మలే